ముందస్తు రక్షా బంధన్ వేడుకలు

కరీంనగర్‌లో మాజీ మంత్రి ఈశ్వర్‌కు రాఖీ కడుతున్న పార్టీ మహిళా కార్యకర్తలు

ధర్మారం, ఆగస్టు 18: ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, కరీంనగర్‌లోని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇంటిలో ఆదివారం రక్షాబంధన్ వేడుకలు జరిగాయి. ధర్మారం కాంగ్రెస్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు పార్టీ మహిళా కార్యకర్తలు రాఖీలు కట్టారు. కరీంనగర్‌లో మాజీ మంత్రి ఈశ్వర్‌కు ఆయన సతీమణి స్నేహలత సమక్షంలో రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.

కాంగ్రెస్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్‌కు రాఖీ కడుతున్న మహిళా కార్యకర్తలు

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 18: రాఖీ పండుగను పురస్కరించుకుని పెద్దపల్లి తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు ఈశ్వరీయ బ్రహ్మకుమారీ సంస్థ సభ్యులు ముందస్తు రాఖీ కట్టి పండుగను జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న తహసీల్దార్‌కు సభ్యులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

అల్లున్ని ఇంటికి పిలిచి అంతమొందించాడు

- పెద్దపల్లి జిల్లా కాచాపూర్‌లో దారుణహత్య

జూలపల్లి, ఆగస్టు 18: మద్యం తాగుదామని పిల్లను ఇచ్చిన మామ అల్లున్ని ఇంటికి పిలిచి హత్య చేసిన ఘటన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కాచాపూర్‌లో కలకలం రేపింది. కాచాపూర్‌లో ఆదివారం పట్టపగలు దారుణ హత్య జరిగింది. పోలీసులు, తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాచాపూర్ గ్రామానికి చెందిన జేజేల అశోక్ అలియాస్ చెత్తయ్య (45)కు ఇదే గ్రామానికి చెందిన జాడి కనుకయ్య తన కూతురును ఇచ్చి 20 ఏండ్ల క్రితం వివాహం చేశాడు. అశోక్ గ్రామంలోనే వ్యవసాయ పనులు చేసుకుంటూ, మేకలు మేపుకుంటూ జీవిస్తున్నాడు. అయితే మామ, అల్లుడికి మధ్య పలు విషయాలపై పదేండ్లుగా గొడవలు ఉన్నాయి. అల్లుడికి తన భార్యతో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో పథకం ప్రకారం చంపేయాలని మామ అనుకున్నాడు. ఈ క్రమంలో ఆదివారం అశోక్‌ను మద్యం తాగుదామని, ఇంటికి రావాలని నమ్మించి పిలిపించుకున్నాడు. మద్యం తాగారు. ఆ తర్వాత ఇరువురి మధ్య కొంతసేపు వాగ్వాదం జరిగి గొడవకు దారితీసింది. దీంతో కనుకయ్య ఇంట్లో ఉన్న ఇనుప రాడు, బండరాయితో అశోక్ తలపై బలంగా కొట్టగా తీవ్ర రక్తగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటన స్థలాన్ని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, జూలపల్లి, ఎస్ఐ శ్రీధర్ సందర్శించి వివరాలు సేకరించారు. అశోక్‌కు భార్య అంజలి, నలుగురు కూతుర్లు ఉన్నారు. కూతురు జేజేల శారద ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెచ్చులూడుతున్న మంథని దవాఖాన భవనం

- భయం భయంగా సిబ్బంది విధులు

మంథని సామాజిక వైద్యశాల

మంథని, ఆగస్టు 18: మంథనిలోని సామాజిక వైద్యశాల(సీహెచ్‌సీ)భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు పెచ్చులూడుతుండడంతో రోగులు.. అటు వైద్య సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని రోజుల క్రితం డాక్టర్ ఉండే గది ముందు భాగంలోని స్లాబ్ నుంచి పెద్ద సైజ్‌లో పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. నిత్యం దవాఖానకు వచ్చే వందలాదిమంది రోగులు, విధులు నిర్వర్తించే వైద్యసిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సూతన భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు.



పెచ్చులూడుతున్న దవాఖాన భవనం స్లాబ్

మంథని: సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న పుట్ట మధూకర్

పెద్దపల్లి: సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

జ్యోతినగర్ : ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో కేక్ కట్‌చేస్తున్న గౌడ కుల బాంధవులు

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

పెద్దపల్లి/సుల్తానాబాద్ రూరల్/ఓదెల/కాల్వశ్రీరాంపూర్/జ్యోతినగర్/రామగిరి/కమాన్‌పూర్/జూలపల్లి/ఎలిగేడు/ముత్తారం/ధర్మారం/పెద్దపల్లి రూరల్, ఆగస్టు18 : సర్దార్ సర్వాయిపాపన్న జయంతిని జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి-మంథని పై ఓవర్ వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి మా జీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగించాలని ఆయన తెలిపారు. ధర్మారం మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద సర్వాయి పాపన్న చిత్ర పటానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతి నగర్ ఎన్టీపీసీ నుంచి రామగుండం బీ పవర్‌హౌస్ వరకు గౌడ కులస్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు కోల విజయకుమార్, ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి: సర్వాయి పాపన్న చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జల్ద అరుణ శ్రీ, గౌడ సంఘం నాయకులు

గోల్కొండ ఖిల్లాను ఏలిన గొప్ప వ్యక్తి

మంథని, ఆగస్టు 18: కల్లుకు శిస్తు కట్టమని అప్పటి పాలకులపై తిరుగుబాటు చేసి గోల్కొండ ఖిల్లాను ఏలిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఖనిలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

కోల్‌సిటీ, ఆగస్టు 18 : గోదావరిఖనిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పలు సంఘాల బాధ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గోదావరిఖని గాంధీనగర్‌లో గల ఎండీహెచ్ డబ్ల్యూఎస్ బా లల సంరక్షణ కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. గోదావరిఖనిలో పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే, మేయర్ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెట్ బొంకూరి మధు, న్యాయవాది రమే శ్, పలు సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతిలో పాల్గొన్న నాయకులు

సుల్తానాబాద్ రూరల్ : చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఓదెల: కొలనూర్‌లో పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న గౌడ సంఘ నాయకులు

కోల్‌సిటీ : గోదావరిఖనిలో సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పలు సంఘాల బాధ్యులు

రామగిరి : సింగిరెడ్డిపల్లెలో పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కుక్కల గుంపులతో గుబులు

ముత్తారం, ఆగస్టు 18: మండలంలోని అన్ని గ్రామాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఒంటరిగా బయటకెళ్లేందుకు జంకుతున్నారు. కుక్కలు వెంబడిస్తుండడంతో ద్విచక్ర వాహనదారులు భయపడుతున్నారు. ఇటీవల పలుచోట్ల అదుపుతప్పి ప్రమాదాల బారినపడ్డారు. అధికారులు స్పందించి కుక్కలను నియంత్రించాలని కోరుతున్నారు.

రోడ్డుపై గుంపుగా ఉన్న కుక్కలు

బాలుడి కుటుంబానికి రూ. 30లక్షల పరిహారం ఇవ్వాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 18: మారుడుపల్లి శివారులోని స్టోన్ క్రషర్‌లో ఆగస్టు 14న జరిగిన పేలుళ్లలో మరణించిన కుందన్ కుమార్ కుటుంబానికి రూ. 30లక్షల పరిహారం ఇవ్వాలని మహానుభావుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి దవాఖానలో కైలాసం మాట్లాడారు. కుమార్ మృతదేహానికి నాలుగు రోజుల తర్వాత పోస్ట్‌మార్టం నిర్వహించడం బాధాకరమన్నారు. ప్రమాదానికి గల కారణాలను బహిర్గతం చేయాలని అధికారులను కోరారు. క్రషర్ యజమానిపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మాస్ నేత అంబాల నరేశ్ ఉన్నారు.

కనుల పండువగా ఆదివరాహస్వామి జయంత్యుత్సవాలు

కమాన్‌పూర్, ఆగస్టు 18 : మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరాహస్వామి ఆలయంలో స్వామి వారి జయంత్యుత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారికి 108 కలశాలతో శత ఘటాభిషేకం చేశారు. ఉత్సవాలకు దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. సుప్రభాతం, నిత్య తిరువారాధన సేవా కాలం, నిత్యాభిషేకం, గోపూజ, అష్టోత్తర శత ఘటాభిషేకాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కొసన కాంతారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా, అర్చకులు వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులు, రామనుజం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. మాదాసు రవీందర్ అన్నదానం చేశారు. ఎస్ఐ కొట్టె ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

స్వామివారికి తొడిగిన వెండి తొడుగు

స్వామి వారికి పాలాభిషేకం చేస్తున్న అర్చకులు

ఆదివరాహస్వామికి వెండి తొడుగు

కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కోలేటి నాగభూషణం ఒక కిలో, ముత్యాల దామోదర్, పిన్న నాగయ్య, పిన్న శ్రీనివాస్, పిన్న సుధీర్, ఒల్లాల సత్యనారాయణ, కొలిపాక వెంకటేశ్వర్లు, ఘనపురం రమేశ్, మాచిడి రాజు, గుండా కిరణ్, సింగరేణి సీ అండ్ ఎండీ బలరామ్ నాయక్ సతీమణి శారద, సింగరేణి డైరెక్టర్ సతీమణి కల్యాణి తదితరులు సుమారు 6 కిలోల వెండి తొడుగును స్వామి వారికి అందజేశారు. ఈవో గోసాల కాంతారెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి తొడిగారు.

జూనియర్ లైన్‌మన్లకు ఏఎల్ఎంగా ఉద్యోగోన్నతులు

రామగిరి, ఆగస్టు 18 : బేగంపేట విద్యుత్ సెక్షన్‌లో ప లువురు జూనియర్ లైన్‌మెన్లకు ఏఎల్ఎంగా ఉద్యోగోన్నతులు లభించాయి. వీరిలో తిపిరివెట్టి రమేశ్ (రత్నాపూర్), ఈశ్వరోజు ప్రభాకర్ (పన్నూరు), బియ్యాల సంతోష్ (నాగపల్లి), మాదాసు రాజేశ్ (బేగంపేట), కందుల అంజయ్య (లద్నాపూర్), బండి శ్రీనివాస్ (ఆదివారంపేట) ఉన్నారు. సబ్ స్టేషన్ ఆవరణలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వీరికి ఏఈ మహేందర్ రెడ్డి ఉద్యోగోన్నతి పత్రాలు అందజేసి అభినందించారు. సబ్ ఇంజినీర్ కుమ్మరికుంట సతీశ్, లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్లు గోలి సత్యం, ఉప్పు శ్రీనివాస్, లింగారెడ్డి, బండారి మల్లేశం, వేగోళపు లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతి పత్రాలు అందజేస్తున్న ఏఈ

ఎన్టీపీసీలో వృక్షాబంధన్ వేడుక

చెట్టుకు రాఖీ కడుతున్న మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు చంద్రకళ

రక్షా బంధన్‌ను పురస్కరించుకొని ఆదివారం ఎన్టీపీసీలో తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృక్షాబంధన్ వేడుక నిర్వహించారు. మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ చెట్టుకు రాఖీ కట్టారు. ఇక్కడ మహిళా మిత్ర స్వచ్ఛంద సంస్థ సభ్యులు మేడగోని స్వప్న, శ్యామల, జక్కెన శ్రీలత, గోలివాడ సరిత, నసీమా, అక్తర్‌పాషా, తదితరులున్నారు.

-జ్యోతినగర్, ఆగస్టు 18

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని పట్టణంలోని విద్యానగర్ ఉన్న శ్రీరామ విద్యాలయంలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 24 ఏళ్లకు కలుసుకున్న విద్యార్థులు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. పాఠశాల వ్యవస్థాపకుడు, హెచ్ఎం పిట్టల రాజేందర్‌కు నివాళులర్పించారు. ఉపాధ్యాయులు పద్మావతి, భాగ్యలక్ష్మి, ఉమాదేవి, జయశ్రీ, జ్యోతి, బీ సరోజనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. -ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 18

ముత్తారం వ్యవసాయాధికారిగా అనూష

బాధ్యతలు స్వీకరిస్తున్న నూతన ఏవో

ముత్తారం, ఆగస్టు 17: ముత్తారం మండల వ్యవసాయాధికారిగా అనూష బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న చిందం శ్రీకాంత్ రామగిరి మండలానికి వ్యవసాయాధికారిగా బదిలీ కాగా ఆయన స్థానంలో ముత్తారం వ్యవసాయాధికారిగా జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న అనూష ఇక్కడ శనివారం విధుల్లో చేరారు. ఆమెకు శ్రీకాంత్ బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుల స్వీకరణ

పెద్దపల్లి, ఆగస్టు18: రుణమాఫీ కానీ రైతులను నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణమాఫీ రాని రైతులు దగ్గరలో ఉన్న రైతు వేదికలో ఏఈవోలకు దరఖాస్తుతోపాటు పట్టదారుపాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్ సంబంధిత జిరాక్స్ పత్రులను అందజేయాలని సూచించారు.

రేపు విద్యుత్ వినియోగదారుల కోర్టు

మంథని, ఆగస్టు 18: విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టును ఎస్ఎల్‌బీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసినట్లు టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్‌వీ వేణుగోపాలచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చటం, లో వోల్టేజీ హెచ్చు తగ్గులు, మొదలగు సమస్యలపై విద్యుత్ వినియోగదారులు రాత పూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ లోకల్ కోర్టును మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి, బేగంపేట సెక్షన్‌ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరా

పెద్దపల్లి, ఆగస్టు18: సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల, గట్టెపల్లి ఇసుక రీచ్‌ల నుంచి మన ఇసుక వాహనం ద్వారా ఈనెల 19న పెద్దపల్లి సుల్తానాబాద్ మండలాలకు ఇసుక సరఫరాను ప్రారంభిస్తున్నామని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక సరఫరా కోసం ఆన్‌లైన్ https://tgmiv.cgg.gov.in వెబ్‌సైట్‌లో బుకింగ్ చేసుకోవాలని, ఇసుక బుక్ చేసిన 48గంటల్లోగా డెలివరీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక బుకింగ్‌లో ఇబ్బందులు ఎదురైతే కాల్ సెంటర్ 08728-223310, 08728-223318 నంబర్లలో సంప్రదించాలన్నారు. వివరాలు కోసం ఇన్‌చార్జి అధికారి శ్రీనివాస్ 9515977538కు ఫోన్ చేయాలని సూచించారు.

మహిళల భద్రతే షీటీమ్ లక్ష్యం

గోదావరిఖని, ఆగస్టు 18: మహిళల భద్రత కోసమే షీ టీమ్ పనిచేస్తున్నదని పెద్దపల్లి జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఏఎస్ఐ మల్లయ్య అన్నారు. ఆదివారం అంతర్గాంలోని కేజీబీవీ స్కూల్లో విద్యార్థినులకు భద్రత, ఆన్‌లైన్ మోసాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళ భద్రతే తమ ధ్యేయమని ప్రతిరోజూ బస్టాండ్, ప్రధాన చౌరస్తా, స్కూల్, కళాశాలల వద్ద షీటీమ్ నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురిచేసిన భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఇక్కడ షీటీమ్ సిబ్బంది స్నేహలత, సురేశ్‌తోపాటు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులున్నారు.

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ మోసం

సమావేశంలో మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

ముత్తారం, ఆగస్టు 18: రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు. స్వగృహంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని రైతులకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని మూడు దఫాలుగా మాఫీ చేసినా ఇప్పటివరకు 40 శాతం రైతులకు కూడా మాఫీ కాలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన వేంటనే పంటకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ఇచ్చిన హామీని ఎగనామం పెట్టారన్నారు. అధికారంలోకి వస్తే ఏటా రూ.16వేలు ఇస్తామని చెప్పి రైతులకు కుచ్చుటోపీ పెట్టారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు చిగురు విద్యాసాగర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189